# పేద విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్న ఎమ్మెల్యే డా” మేడిపల్లి సత్యం కు ధన్యవాద తీర్మానం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 19**
**కరీంనగర్ జిల్లా గంగాధర**

వివేకానంద విద్యాలయంలో ఎమ్మెల్యేకు ధన్యవాద తీర్మానం గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యార్థి దోమకొండ సిద్ది వర్ధన్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో సీటు సాధించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా” మేడిపల్లి సత్యం ఆర్థిక సాయం చేశారు అంతేకాకుండా పదవ తరగతి పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎందరో విద్యార్థులకు ఆర్థిక సాయం చేసినందుకు గాను పాఠశాలలో ధన్యవాద తీర్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో ఉన్నత విద్యావంతులు డా”మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేగా గెలవడం నియోజకవర్గం ప్రజలందరి అదృష్టం. పేద విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టడం,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయలు చేయడం,విద్యార్థులకు అండగా ఉండటం గొప్ప పరిణామం అని కొనియాడారు.ఉన్నత విద్యావంతులు ప్రజాప్రతినిధులు అయినప్పుడే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని,పేద కుటుంబాల నుంచి ఉన్నత విద్యావంతులు బయటికి వస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై జగిత్యాల టౌన్ పోలీసుల దాడి ఐదుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్

**జగిత్యాల నియోజకవర్గం. (ఆగస్టు 18 జనసముద్రం న్యూస్)**

జగిత్యాల పట్టణంలో గల గోవిందు పల్లె ప్రాంతంలో సాయంత్రం సమయంలో జగిత్యాల టౌన్ పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి సుమారు 80,600/- రూపాయలు సీజ్ చేసినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలియపరిచారు.

# ఎమ్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 19**
**నల్గొండ జిల్లా దేవరకొండ**



దేవరకొండ పట్టణంలోని.ఎమ్ కే ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.సకాలంలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యూఐ.నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

39